# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 55 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | ఆదివారం | 25-5-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# కేరళను తాకిన రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఏపీలోకి ప్రవేశించే అవకాశం

**తిరువనంతపురం మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. -మిగతా 2 లో



## కొవిడ్ కొత్త వేరియంట్స్ కలకలం..!

కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 లను గుర్తింపు

**న్యూఢిల్లీ, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశంలో కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. పలుచోట్ల కొవిడ్ కొత్త వేరియంట్ లను అధికారులు గుర్తిస్తున్నారు. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న వేళ కొత్త వేరియంట్‌లు వెలుగుచూస్తుండటం కలకలం రేపుతోంది. భారత్‌లో కొవిడ్ కొత్త -మిగతా 2 లో



### కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో
## భారీ అవకతవకలు

- మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
- ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన -మిగతా 2 లో




### వికసిత భారత్ లక్ష్య సాధనలో
# మాది కీలక భూమిక

ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

**న్యూఢిల్లీ, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక -మిగతా 2 లో



## నేడు ఎన్‌డిఎ సీఎంల తో ప్రధాని భేటీ

- భేటీకి హాజరు కానున్న డిప్యూటి సీఎంలు

**న్యూఢిల్లీ, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల కీలక సమావేశం ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశం అశోకా హోటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగనుంది. జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, భారత బలగాలు ఇటీవల చేపట్టిన మిలటరీ యాక్షన్, అనంతర క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు తదితర -మిగతా 2 లో

# కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి

- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సీఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

**న్యూఢిల్లీ,మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి -మిగతా 2 లో



## గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

- బనకచర్లకు అనుమతితో తెలంగాణకు బిజెపి ద్రోహం
- దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్




**హైదరాబాద్,మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి -మిగతా 2 లో

## రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణలో రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. రాబోయే రెండుమూడు రోజుల్లో తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఏపీ వరకు -మిగతా 2 లో





## శాంసంగ్‌నూ టార్గెట్ చేసిన ట్రంప్

ఉత్పత్తులను అమెరికాలోనే తయారు చేయాలని వార్నింగ్


**అమెరికా మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రముఖ ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ కి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. అమెరికాలోనే ఫోన్లను తయారు చేయాలని చెప్పారు. లేదంటే 25శాతం సుంకాన్ని విధిస్తామంటూ తీవ్రంగా హెచ్చరించారు. అయితే, మరో దిగ్గజ మొబైల్ ఉత్పత్తుల సంస్థకు కూడా ట్రంప్ ఇదే తరహా హెచ్చరికలు చేశారు.యాపిక్ ప్రత్యర్థి, దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ మొబైల్ సంస్థ శాంసంగ్ తమ ఉత్పత్తులను అమెరికాలోనే తయారు -మిగతా 2 లో

### పార్టీ అధినేతకు లేఖలు రాస్తే
# తప్పేమి కాదు

మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్

**హైదరాబాద్, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం -మిగతా 2 లో



# వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు- చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు- రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే-టె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్ధతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం.

## నేడు ఎన్‌డిఎ సీఎంల తో ప్రధాని భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఇండియా ఇటీవల విజయవంతంగా కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించడంపై కీలకంగా ఈ సమావేశం జరుగనుందని అధికార వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్, మిలటరీ దాడుల అనంతరం భారతదేశం తీసుకున్న విస్తృత భద్రతా వ్యూహంపై నాయకులు సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు. జాతీయ భద్రత, -టె-ర్రరిజంపై ప్రభుత్వ వైఖరిపై ఈ సమావేశం విస్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఆయా అంశాలపై ఎన్డీయే భాగస్వాముల మధ్య పరస్పర సహకారంపై కూడా చర్చిస్తారు. కాగా, ఇప్పటికే అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగడుతోంది. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతకు కట్టు-బడి ఉన్నామనే బలమైన సంకేతాలిస్తోంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా జాతీయ భద్రతపై భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యగళం వినిపించేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

## పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు.

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి.

## రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని తెలిపింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇక తెలంగాణలో రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్,
నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. 26న నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని చెప్పింది.

## కేరళను తాకిన రుతుపవానాలు

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు- ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి.

## కొవిడ్ కొత్త వేరియంట్స్ కలకలం..!

(మొదటి పేజీ తరువాయి)

వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్‌ఎఫ్.7 లను గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది.ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కేసు ఏప్రిల్‌లో వెలుగుచూడగా.. ఎల్‌ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులను ఈ నెలలో గుర్తించినట్లు కన్సార్టియం తెలిపింది. ఆ కేసులు తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. మూడేళ్లలో తొలిసారి ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కొవిడ్ విస్తృతి నేపథ్యంలో అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. అయితే ప్రస్తుతం కరోనా కేసులు పెరుగుతున్నప్పటికీ వాటి తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ఇటీవల కాలంలో ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్‌ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు- చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమిషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పించారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

## శాంసంగ్‌నూ టార్గెట్ చేసిన ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని స్పష్టం చేశారు. లేదంటే 25 శాతం దిగుమతి సుంకాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికాలో పరికరాలను విక్రయించే ఏ మొబైల్ తయారీ సంస్థకైనా ఈ టారిఫ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. యాపిల్ ఒక్కటే కాదు.. శాంసంగ్ అయినా.. ఇంకే సంస్థ అయినా తమ ఉత్పత్తులను అమెరికాలోనే తయారు చేయాలి. అలాకాకుండా ఇతర దేశాల్లో ఉత్పత్తి చేసినవి తీసుకొస్తే మాత్రం అది అన్యాయమైన ప్రక్రియ. అమెరికాలో పరికరాలను విక్రయించే ఏ మొబైల్ తయారీ సంస్థ అయినా.. ఇక్కడ ప్లాంట్ నిర్మిస్తే ఎలాంటి టారిఫ్‌లు ఉండవు. లేదంటే 25 శాతం దిగుమతి సుంకాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని ట్రంప్ స్పష్టం చేశారు. దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ మొబైల్ సంస్థ శాంసంగ్.. అమెరికా మార్కెట్లో నంబరు 2 విక్రేతగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఈ కంపెనీ ఏటా 220 మిలియన్ ఫోన్లను విక్రయిస్తుండగా.. ఇందులో 60శాతం మొబైల్స్‌ను వియత్నాంలో ఉత్పత్తి చేస్తున్నారు. ఇక్కడి నుంచే ఎక్కువగా అమెరికాకి ఎగుమతి అవుతున్నాయి. మరోవైపు కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం.. 2024లో భారత్‌లో తయారు చేసిన మొత్తం స్మార్ట్‌ఫోన్లలో యాపిల్, శాంసంగ్ 94 శాతం వాటా కలిగి ఉన్నాయి. 2025 మార్చి త్రైమాసికంలో భారత్‌లో శాంసంగ్ మార్కెట్ వాటా 17 శాతంగా ఉంది.స

### గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

(మొదటి పేజీ తరువాయి)


రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్దంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు.


## 2025 మే 25, ఆదివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
త్రయోదశి: మే 25, తెల్లవారుజామున 12:02 ర
నుండి మే 26, రాత్రి 10:34 వరకు
నక్షత్రం
అశ్విని: మే 25, సాయంత్రం 4:12 వరకు
భరణి: మే 25, సాయంత్రం 4:12 నుండి మే 26, సాయంత్రం 4:51 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:44
సూర్యాస్తమయం: సాయంత్రం 6:41
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 3:47
చంద్రాస్తమయం: మధ్యాహ్నం 4:28
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 నుండి 4:58 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 నుండి 12:38 వరకు
అమృతకాలం: రాత్రి 5:36 నుండి 7:11 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: సాయంత్రం 4:00 నుండి 5:37 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:15 నుండి 1:52 వరకు
గులిక కాలం: ఉదయం 3:51 నుండి 5:28 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 5:44 నుండి 6:35 వరకు
మధ్యాహ్నం 4:23 నుండి 5:15 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 2:14 నుండి 3:49 వరకు

# కనువిందు చేస్తున్న ఆరుద్ర పురుగు






**ఇబ్రహీంపట్నం మే 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పురుగులు వాతావరణం చల్లబడి, తొలకరి జల్లులు కురవగానే నల్లని నేలపై ఇవి ఎర్రని బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి. అయితే ఈసారి కొద్దిగా ముందే వచ్చేశాయి. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభమైన తర్వాత ఆరుద్ర కార్తీ సమయంలో మాత్రమే ఈ ఎర్రటి దూది.లాంటి పురుగులు కనిపిస్తుంటాయి. అయితే ఈసారి మే నెలలో వర్షాలు కురుస్తుండటంతో యాచారం మండలం నక్కర్త-మేడిపల్లి గ్రామం శివార్లలో ఆరుద్ర పురుగులు భూమిలోంచి బయటికి వచ్చి తిరుగుతున్నాయి. ఆరుద్ర



కార్తే రాకముందే పంట పొలాల్లో పురుగులు కనిపించడం శుభసూచకమని రైతులు అంటున్నారు. రైతులను ఆశీర్వదించి వెళ్లే దేవతలా అనిపిస్తుంది... ఎర్రగా నిగనిగలాడుతూ చూడముచ్చటగా ఉండే పురుగు ఏ హాని చేయదు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే కనిపించి.. ఆరుద్ర కార్తీ మరో 30 రోజులు ఉంది ఆరుద్ర పురుగులు ముందే కనిపించడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని ఈ పురుగులు పంటలకు మిత్ర పురుగులని చెబుతున్నారు రైతులు.

# అంధకారంలో వీధులు




**జిల్లేడ్ చౌదరి, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లేడ్ చౌదరి గూడ మండలంలోని వీరన్నపేట్ గ్రామంలో గత వారం రోజులుగా వీధి లైట్లు వెలిగిపోక, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలు రాత్రివేళల్లో బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. మరోవైపు, వర్షాల కారణంగా పాములు, తేళ్లు, విషపురుగుల బెడద పెరిగి గ్రామస్తుల్లో భయాన్ని పెంచుతోంది. గ్రామ పరిశుద్ధత కూడా నిర్లక్ష్యానికి గురవుతోంది. గతంలో ప్రతి ఇంటికి రోజువారీ చెత్త సేకరణ జరిగేది, కానీ ప్రస్తుతం వారానికి రెండు లేదా మూడు రోజులకు మాత్రమే పరిమితం అయింది. స్థానిక అధికారులు గ్రామంపై సరైన శ్రద్ధ చూపకపోవడం, ప్రజలకు మరింత ఇబ్బందిగా మారింది. తక్షణమే అధికారుల జోక్యం అవసరంఅని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్,గ్రామ కార్యదర్శి తమ గ్రామంపై దృష్టి సారించి,వీధి లైట్ల మరమ్మతులు,పరిశుద్ధత మెరుగుదల వంటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు



**వనపర్తి,మే 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం పెబ్బర్ మార్కెట్ యార్డు, చెలిమిళ్ళ, వెంకటాపూర్, అయవారిపల్లి వరి కొనుగోలు కంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, తేమ శాతం సరిగ్గా వచ్చిన వడ్లను తూకం చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. లారీలు వచ్చిన వెంటనే ధాన్యాని మిల్లులు, గోదాములకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతుండటంతో వడ్లు తడచిపోకుండా టార్ఫాలిన్ కప్పాలని నిర్వాహకులను ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రతి కొనుగోలు కేంద్రానికి లారీలు ప్రతిరోజూ వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్వహణ పై నిర్లక్ష్యంగా ఉన్న శ్రీరంగాపూర్ కొనుగోలు కేంద్రం సి.ఇ.ఒ కు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**ఆమనగల్, మే 24(నీలగిరిఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కేక్ కటింగ్,స్వీట్లు పంపిణీ,స్థానికులకు పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. టీపీసీసీ సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ అధ్యక్షులు యాట నరసింహ,మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీపాతి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు కేక్ పంచిపెట్టి,మహేష్ కుమార్ గౌడ్ సేవలను కొనియాడారు. పార్టీ బలోపేతానికి,ప్రజా సంక్షేమానికి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న సేవలను నాయకులు ప్రశంసించారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్,పట్టణ అధ్యక్షులు వస్పూల మానయ్య,మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు,నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జగన్,ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కృష్ణ నాయక్,అబ్దుల్ ఖాదర్,శ్రీనివాస్ రెడ్డి,కరీం,యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్,ఎన్ఎస్ఈయూఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్,సురేష్ నాయక్,ధోని తదితరులు పాల్గొన్నారు.

### నారోజు సుశీల ప్రథమ వర్ధంతికి హాజరైన శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి.



**రంగారెడ్డి, మే 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: అల్మాస్గూడ కి చెందిన నారోజు బ్రహ్మాచారి మాతృమూర్తి స్వర్గస్తులై సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ఆమె ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన నారోజు కుమారస్వామి చారి. తన మిత్రుడైన బ్రహ్మాచారి తల్లి సుశీల ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే వారి ఆలోచనలను వారి యొక్క ఆశయాలను నెరవేరుస్తూ ముందుకు సాగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బండోజు రవి చారి, నారోజు వెంకటేశ్వర్లు చారి, పోలోజు శ్రీమన్నారాయణ, పోలోజు బ్రహ్మాచారి పాల్గొన్నారు.

# కవిత లేఖపై కాంగ్రెస్ పార్టీ స్పందన



**కల్వకుర్తి, మే 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుంట్ల కవిత రాసిన లేఖకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కల్వకుర్తి పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఏమి చేసినట్టుగా ప్రచారం చేయడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. బీఆర్ఎస్‌లో ప్రజాస్వామ్యం లేకపోవడంతో కేసీఆర్ తన కుటుంబ సభ్యులతో రాజకీయ విషయాలు చెప్పుకోలేని స్థితికి చేరుకున్నారని విమర్శించారు.

**బీఆర్ఎస్‌లో రాజకీయ సంక్షోభం**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేసిఆర్ ప్రభుత్వం మద్దతు ఇవ్వలేదని, ఫామ్‌హౌస్‌కు పరిమితమైన పాలన ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కవిత లేఖలోని అంశాలు వరంగల్ సభ తర్వాత వెలుగులోకి వచ్చాయని,కుటుంబ రాజకీయాలు బీఆర్ఎస్‌లో దారుణంగా సాగుతున్నాయని తెలిపారు.
కేసీఆర్ కుటుంబ విభేదాలను ప్రజలను మభ్యపెట్టడానికి ఉపయోగించుకోవడం సరైన దారిలో లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారం చేస్తే తగిన గుణపాఠం చెబుతామని విజయకుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

### ఆపరేషన్ సింధూరం విజయోత్సవం సందర్భంగా దేశంలోనే మొదటి రక్తదాన శిబిరాని ఏర్పాటు చేసిన యువశక్తి ఫౌండేషన్

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఎల్ మురళీకృష్ణ



**వనపర్తి,మే 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాని పురస్కరించుకొని భారతదేశంలోనే మొదటి రక్తదాన శిబిరం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. శనివారం ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథి ఎస్ఎల్ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట దేశంలోనే ఖిల్లా గణపురం మండలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధును రక్తదాన శిబిరానికి సహకరించిన యువకుల్ని అందరినీ అభినందించారు. కాగితాల మధు మాట్లాడుతూ జననీ కంటే జన్మభూమి గొప్పది ఎంతోమంది జవాన్ లు దేశ భద్రత కోసం వాళ్ళ ప్రాణాల్ని తృణంగా పెట్టేస్తున్నారు అలాంటి జవాన్లకు ఏదైనా ఆపద వస్తే రక్తం ఇచ్చి ప్రాణాల్ని కాపాడడానికి భారతదేశ యువత సిద్ధంగా ఉంది అని తెలిపారు.ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ అనేది ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది. అవసరం వచ్చినప్పుడు యువకులందరూ బ్లడ్ డొనేషన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం 45యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియన్ రెడ్ క్రాస్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ మురళీకృష్ణ, ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు, ఆగారం ప్రకాష్, బుచ్చిబాబు గౌడ్, మహేందర్, మునగాల బాబు యువకులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్:: రక్తదానం చేస్తున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు.

# జర్నలిస్టుల డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఫెడరేషన్ పోరాటాలు

**-జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ గౌడ్ సైదులు**
**-షాద్ నగర్ టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**
**-షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా రాఘవేందర్ గౌడ్**
**-ప్రధాన కార్యదర్శిగా నరేష్**




**షాద్ నగర్, మే 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పోరాటాలు నిర్మిద్దామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ గౌడ్ సైదులు అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ నియోజకవర్గ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. శనివారం షాద్ నగర్ పట్టణ శివారులోని ఎన్హెచ్ 44 హోటల్ లో టిడబ్ల్యూజేఎఫ్ నాయకుడు మల్లేష్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ సైదులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా జె. రాఘవేందర్ గౌడ్ (సూర్య), ప్రధాన కార్యదర్శిగా నరేశ్ (నవ తెలంగాణ). కోశాదికారిగా రమేశ్ (దిశ), ఉపాధ్యక్షులుగా శీనయ్య, వెంకటయ్య, రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ గౌడ్, సలహాదారులుగా గోపాల్ కార్యవర్గ సభ్యులుగా మల్లేష్, మల్లికార్జున్, నరేందర్ గౌడ్, ప్రభాకర్, బాను లను ఏకగీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. జర్మలిస్తుల గుర్తింపు కార్డుల జారీ, ఇండ్ల స్థలాల వంటి అంశాలు మరుగున పడిపోయాయన్నారు. జర్మలిస్తులంతా ఏకమై తమ హక్కులను సాచించుకోవాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన షాద్ నగర్ డివిజన్ కమిటీ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యూనియన్ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్య క్రమంలో టిడబ్లూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు లక్కాకుల రమేష్, టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు సూర్య గణేశ్, దిశ సురేష్, నర్సింహారెడ్డి రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# పట్టువదలని విక్రమార్కుడు "ఎమ్మెల్యే శంకర్"

**-బుచ్చి గూడ లో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం**
**-హాజరైన మార్కెట్ కమిటీ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ తదితరులు**
**-అభివృద్ధిలో ఇది శుభ సూచకం**
**- తాండ్ర కాశీనాథ్ రెడ్డి**



**షాద్ నగర్, మే 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టువదలని విక్రమార్కుడు అని ఏదైనా తలుచుకుంటే ఆ పని అయ్యేదాకా విక్రమార్కుడిలా పనిని సాధిస్తారని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ లు అన్నారు. ఫరూక్ నగర్ మండలం బుచ్చిగూడ గ్రామంలో శనివారం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తనరా కాశీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 184 కోట్ల రూపాయలు మంజూరు చేయడం శుభసూచకమని అన్నారు. అదేవిధంగా బుచ్చిగూడా గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న అంశాలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామం తో పాటు శ్రీ వెంకటేశ్వర హాచరీస్, వెలిజర్ల, కొత్తపేట, ఎక్లాస్ ఖాన్ పేట, సంగెం తదితర ముఖ్యమైన గ్రామాలతో పాటు ఎందరో భక్తులకు ప్రీతిపాత్రమైన జేపీ దర్గా, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇప్పుడు మార్గం సుగమం కాబోతుందని కాశీనాథ్ రెడ్డి అన్నారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గత పదివేల లో ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని ఆశించగా కేవలం కొందరి స్వార్థ ప్రయోజనాల కోసమే ఈ బ్రిడ్జినీ వాడుకునే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే శంకర్ వచ్చాక ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందని అన్ని గ్రామాలకు వంతెన సహకారం అందే విధంగా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో దూర దృష్టితో బ్రిడ్జ నిర్మాణం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదేవిధంగా ఎమ్మెల్యే శంకర్ తమ గ్రామ సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి తదితరులకు గ్రామస్తులు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటరెడ్డి తిరుపతి రెడ్డి నరేందర్ రెడ్డి వెంకటయ్య గౌడ్ మహేష్ యాదవ్ వెంకటరమణ రెడ్డి పాలేష్ యాదవ్ ప్రవీణ్ రెడ్డి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించే పార్టీ సిపిఐ

**-సిపిఐ 23వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి**
**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి సురేందర్ రెడ్డి**




**కరీంనగర్, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కరీంనగర్ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా మహాసభల కరపత్రాన్ని ఈరోజు కరీంనగర్ రూరల్ మండలంలోని చమనపల్లి, గుంటురూపల్లి,నగునూరు గ్రామాల్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని బ్రిటిష్ వలసవాదుల నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వాతంత్రోద్యమంలో పాల్గొని కీలక భూమిక పోషించిన పార్టీ సిపిఐ అని దేశం కోసం దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపిందని పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన ఘనమైన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం భక్తి కోసంవెట్టి చాకిరి,విముక్తి కోసం, బానిసత్వం పోవాలని విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట రహితంగానికి సిపిఐ నాయకత్వం వహించిందని 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన పార్టీ అని 4,500 మంది అమరవీరుల ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. మహాసభలు ఈనెల 27వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ లోని మధు గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రారంభమవుతాయని ఈ యొక్క ప్రారంభానికి లిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ లు హాజరవుతారని అన్నారు. ఈనెల 27, 28 తేదీలలో జరిగే మహాసభల్లో 300 మంది జిల్లాలో ఎంపిక కాబడ్డ ప్రతినిధులు పాల్గొంటారని ఈసభలలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు రెండు రోజులపాటు సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తారని మహాసభల జయప్రదం కి కార్యకర్తలుకృషి చేయాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి కోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి సాయవేణి రాయమల్లు,నాయకులు మెరుగు రాములు, దిమ్మటీ నాంపల్లి రాజు, మణి,లక్ష్మణ్,అమరగొండ స్వామి, శ్రీనివాస్,సంపత్,మల్లేశం, పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# మనోహరాబాద్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు.



**మనోహరబాద్, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మెదక్ జిల్లా మనోహరబాద్ మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ సుహాసిని రెడ్డి సీసీ రోడ్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎలక్షన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు మరింత అభివృధి చెందుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ క్రిష్ణ గౌడ్, శోభన్ రాజ్, విఠల్ రెడ్డి, రాజ్ యాదవ్, శ్రీనివాస్, అశోక్, నాగిరెడ్డి, వెంకట్, అజయ్, మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ.



**తూప్రాన్, మే 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలోనీ తహాశీల్దార్ కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ సుహాసిని రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎలక్షన్ రెడ్డి, నందాల శ్రీనివాస్, కోడిప్యాక నారాయణ, శ్రీశైలం మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**డీఈవో విజయకుమారి**

**మే 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్) మేడ్చల్ జిల్లా 24**

ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను, కల్పిస్తున్న సదుపాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డీఈవో విజయకుమారి అన్నారు. మూడుచింతలపల్లి మండల స్థాయిలో కొల్తూర్ జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహిస్తున్న టీచర్లకు శిక్షణ శిబిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఎస్ఎల్ఎన్, (ఏఐ) అర్టిషిల్ ఇంటలిజెన్స్ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రజల్లోకి తీసుకెళ్లిన్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, నమోదు శాతం పెంచాలన్నారు. నాన్యతపై దృష్టి సారించి ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. ఎంఈవో భాగ్యమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్...

-కరీంనగర్లో హిందువుల బలం స్పష్టంగా కనిపించింది..

-ఏక్తాయాత్రను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు ..

-మీడియా సమావేశంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్, మే 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆద్వర్యంలో హనుమాన్ జయంత రోజున కరీంనగర్లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేష సంఖ్యలో హిందూ బంధువులు అందరూ తరలివచ్చారని, కరీంనగర్ లో హిందువుల బలమేంటనేది స్పష్టంగా కనిపించిందని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. కరీంనగర్లోని ఎస్ బి ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర కు వర్షాన్ని లెక్క చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారన్నారు.భారతదేశ సైనికులు ఎలాగైతే దేశాన్ని కాపాడుతారో... అదే విధంగా పెద్ద ఎత్తున హిందువులు వచ్చి ఏక్తా యాత్ర ను విజయవంతం చేశారని తెలిపారు .హిందూ ఏక్తా యాత్ర భవిష్యత్తులో హిందువుల బలాన్ని మరింత ముందుకు తీస్కెల్లేలా కొండంత అండను చేకూర్చిందన్నారు.

స్వచ్ఛందంగా ఏక్తా ర్యాలీకి తరలి వచ్చిన యువతి యువకులు, మహిళలు, పెద్దలకు, హిందూ బందువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.కరీంనగర్ అంటేనే కాషాయం అనే విధంగా నగర వీధులన్నీ కాషాయ జెండాలతో రెపరెపలాడుతూ అందరికి ఆనందం కలిగించాయన్నారు.. చిన్నారులు సైతం ఏక్తా యాత్ర ర్యాలీలో ఎంతో ఉత్సహాంగా పాల్గొని... నడిరేయి జాము వరకు సంతోషంగా ర్యాలీలో పాల్గొన్నారనీ తెలిపారు.గత కొద్ది రోజులుగా మంత్రి బండి సంజయ్ గారి ఆదేశాల మేరకు హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయడానికి ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క సోదరుడికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.నిన్నటి ర్యాలీని చూసిన తర్వాత కొంత మంది నిద్రలేని రాత్రిని గడిపారనీ, కరీంనగర్ లో కాషాయ దళాన్ని చూసిన తర్వాత కొంత మంది జీర్ణించుకోలేక, అసూయతో కుమిలిపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పీచ్ హిందు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.హిందువులు కలిసి ఐక్యంగా ఉండి... దేశం కోసం, dర్మం కోసం ఏం చేయాలనే విషయాలను బండి సంజయ్ చాలా గొప్పగా వివరించారని, ముఖ్యంగాసనాత ధర్మం, దేశ గొప్పదనం, హిందుత్వ గొప్పదనం లాంటి ఎన్నో విషయాలను కరీంనగర్ ప్రజలకు తెలియజేశారన్నారు. భారత్ పాక్ యుద్దాన్ని ఖర్గె, రాహుల్, రేవంత్ లాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న మనస్తత్వం తో ఆలోచించడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటి కైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన దేశాన్ని చిన్నగా చూస్తూ... ప్రత్యర్థ దేశాలను గొప్పగా చూసే మనస్తత్వం ను మార్చుకోవాలన్నారు. శత్రు దేశం స్థవరాలను కుప్ప కూల్చి... యుద్ధంలో విజయకేతనం ఎగరవేసిన చరిత్ర మన భారత సైన్యం దనీ , ఇంత గొప్ప సైని శక్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కువ అంచనా వేయడం అనేది చాలా దుర్మార్గ చర్య అని మండిపడ్డారు.ఇలాంటి దిగజారుడు తనాన్ని కాంగ్రెస్ పార్టీ మానుకోవాలన్నారు. కల్వకుంట్ల కవిత వాళ్ల తండ్రికి లెటర్ రాస్తే... కరీంనగర్ లో ఒక మంత్రి బీజేపి బీఆర్ఎస్ పై వ్యాక్యలు చేస్తున్న మంత్రికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ లో అంతర్గతంగా జరుగుతున్న విషయానికి బీజేపీ కి ఏమైనా సంబంధం ఉందా..బీఆర్ఎస్ నాయకులు ఆ లేక పట్ల స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత వారికే ఉందన్నారు. గతంలో పొత్తులు పెట్టుకున్న చరిత్ర బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లదే న్నారు. భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని... పోటీ చేసే పరిస్థితి ఉంది తప్పా... బీజేపీతో ఎట్టి పరిస్థితుల్లో లేదన్నారు. మంత్రి తెలిసి తెలియక మాట్లాడుతున్నారా.... గత విషయాలను మరిచి మాట్లాడుతున్నారా ఆయనే సమాదానం చెప్పాలన్నారు.. లోపాయికార ఒప్పందం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు పలికిన చరిత్ర వాళ్లకే ఉందన్నారు.రాబోయే రోజుల్లో బీజేపి పార్టీ ఆధిపత్యాన్ని ఎవ్వరూ కూడ అడ్డుకునే పరిస్థితి లేదని , బీఆర్ఎస్ పార్టీ కి పత్యామ్నాయంగా ప్రజలు బీజేపి పార్టీ వైపు చూస్తున్నారనే కవిత చెప్పిన మాట సజీవ సాక్ష్యమ న్నారు.మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం కు నూతన కార్యవర్గం..

నూతన పాలకవర్గం ఎన్నిక



**తిమ్మాపూర్, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం 14వ వార్షిక మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఇందులో పాలకవర్గ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా చౌదరి పరు శరాములు, ఉపాధ్యక్షులుగా అగునూరి నరేశ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుడిపాటి లక్ష్మారెడ్డి, చిందం చంద్రయ్య, తమ్మనవేని ఓదెలు, సిల్ల పర్షయ్య ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి పరకాల ఎల్లయ్య ప్రకటించారు. ఈ మహాసభ ముఖ్యఅతిథిగా పోరండ్ల సమితి అధ్యక్షులు గుంటి వెంకటేశ్వర్లు హాజరై సహకార సూచనలు చేశారు. మహాసభను విజయంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు సిరిసిల్ల అంజయ్య, నూతన అధ్యక్షులు చౌదరి పరుశరా ములు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇతర సంఘాల అధ్యక్షులు పైడిపల్లి మల్లేశం, నాగపురి శ్రీనివాస్, ఓడ్నాల నారాయణ, ఆడిచర్ల కనకరామలు, చింతాం శ్రీనివాస్, వోరుగంటి సంతోష్ రెడ్డి, సమితి గణకులు కొలిపాక సారయ్య, తోడేంగ నాగరాజ్, సంఘాల గనుకులు గట్టు శ్రీనివాస్, కొట్టాల నాగరాజ్, వేనింక సాంబరాజు, నాయిని శ్రీనివాస్, నూనె వెంకటేష్, సంఘ అధ్యక్షులు సిరిసిల్ల అంజయ్య, ఉపాధ్యక్షులు చల్ల లక్ష్మణ్, పాలకవర్గం సింగం రమేష్, జాప దేవేందర్ రెడ్డి, చల్ల శ్రీనివాస్, గంజి సంజీవ్, చిందం మల్లేశం, సంఘం అకౌంటెంట్ అనుమండ్ల ప్రవీణ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కొలనుపాకను సందర్శించిన బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్

**ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని సోమేశ్వరాలయం మరియు జైన దేవాలయంను సందర్శించిన బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ అనంతరం బిజెపి నాయకులు శాలువతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తేరాల నరసింహులు,అంకం రాజు, తేరాల శంకర్,మిట్టపల్లి భాస్కర్ గౌడ్,వాసం కిషోర్, మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నముల్కనూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు..

- సల్లంగా చూడో పోచమ్మ తల్లో అంటూ ప్రత్యేక పూజలు..

-ఎల్లమ్మతల్లికి బోనాలు...

**చిగురుమామిడి, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి శుక్రవారం బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో డప్పు చప్పులతో ప్రతి గడప నుండి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని శివసత్తులు నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని




మొక్కులు చెల్లించుకున్నారు. ఈనెల 24న శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాదాపు కోటి రూపాయలతో భక్తులు మెచ్చే విధంగా అన్ని హంగులతో రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. భవిష్యత్తులో అందరం ఐక్యమత్యంతో మరింత పెద్ద ఎత్తున జాతరను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గౌడ్, చిలువేరు వెంకటేష్,పైడిపేల్లి సతీష్ గౌడ్,పైడిపల్లి వెంకటేష్,పైడిపేల్లి రమేష్,పూదరి వేణుగోపాల్ గౌడ్,చిలువేరు వేణు గౌడ్, పైడిపల్లి తిరుపతి గౌడ్, పైడిపల్లి కనకయ్య గౌడ్,రంగు లక్ష్మయ్య,గట్టు రాజు గౌడ్,మడ్డి సత్తయ్య, గట్టు తిరుపతి,పైడిపల్లి అంజయ్య,జాగిరి కిషన్,బుర్ర రంగయ్య,పైడిపల్లి అంజయ్య, ముంజ ఐలయ్య,పైడిపల్లి కనకయ్య,పైడిపల్లి తిరుపతి, మల్యాల శ్రీనివాస్,నోముల తిరుపతి,పైడిపల్లి అంజయ్య,గట్టు తిరుపతి,వెంకటేష్,పైడిపల్లి నరేష్,మేడి అంబదాస్,రంగు శ్రీధర్,రంగు శ్రీకాంత్,పైడిపేల్లి అనిత,బండారి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దాతృత్వంతో స్పందించిన సబితా ఇంద్రారెడ్డి ..

-మొక్కలు నాటుతున్న సిబ్బందిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో... వృద్ధుడికి స్వల్ప గాయాలు

-వెంటనే దగ్గర ఉండి హాస్పిటల్ కి తరలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మే24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం గేటు వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న సిబ్బంది పైకి ద్విచక్ర వాహనం దూసుకురావడంతో ఒక వృద్ధుడికి స్వల్ప గాయాలు కావడం జరిగింది..మహేశ్వరం నియోజకవర్గంలో పలు వివాహా వేడుకల్లో పాల్గొని మహేశ్వరం నుండి హైదరాబాద్ వైపుగా వెళ్తున్న మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం గేటు వద్ద జరిగిన సంఘటనను చూసి కాన్వాయ్ ఆపి బాధితున్ని పరామర్శించి హాస్పిటల్ కు పంపించి దాతృత్వం చాటుకున్న సబితా ఇంద్రారెడ్డి... తో పాటు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ,బిమిడి.జంగారెడ్డి ,నందినేని నరేందర్ రెడ్డి ,మహేశ్వరం నియోజకవర్గం ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు లచ్యానాయక్ ,వెంకటరాజిరెడ్డి ,మహేశ్వరం మండలం పి.ఎ.సిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,వద్ది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బిజెపి నాయకులను పరామర్శించిన శ్రీరాములు అందెల



**మహేశ్వరం,మే 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ తుమ్మలూరు గ్రామానికి చెందిన దోమ గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు గణేష్ నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బిజెపి నాయకులు కొండల్ యాదవ్ ని కూడా నివాసానికి వెళ్లి పరామర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, మాజీ సర్పంచులు సురేష్, శ్రీరాములు యాదవ్, గ్రామ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, రఘువీర్, మల్లేష్, రమేష్, కిషోర్, కృష్ణ మరియు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య ఉండే లీడర్లకే గుర్తింపు: కిచ్చన

**- మధ్యలో ఆగిపోకుండా ఉండేందుకే 60 గజాల్లో ఇందిరమ్మ ఇళ్లు.**
**-పార్టీ పదవులు స్థానిక నాయకులే నిర్ణయిస్తారు.**
**-సంక్షేమ పథకాల అమలు తుది నిర్ణయం ఇందిరమ్మ కమిటీలదే**
**-33శాతం రిజర్వేషన్లతో ఆడపడుచులకు మంచి అవకాశాలు**



**మహేశ్వరం,మే 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తుక్కుగూడ, మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేఎల్ఆర్ మాట్లాడారు. ప్రజల మధ్య ఉన్న నాయకులకే పార్టీ పదవులు, భవిష్యత్ లో టికెట్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నీ ఇందిరమ్మ కమిటీల తుది నిర్ణయం ప్రకారమే జరుగుతుందని మరోసారి అన్నారు కిచ్చెన్న. సన్నబియ్యం వల్ల పేదలకు మంచి అన్నం సహా మధ్యతరగతికి ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మధ్య ఆపకుండా ఉండేందుకే 60గజాల్లో ఇల్లు కట్టుకోవాలన్న నిబంధన ప్రభుత్వం పెట్టిందన్నారు లక్ష్మారెడ్డి. దామాషా ప్రకారమే వచ్చే ఎన్నికల్లో సీట్లు కేటాయింపునకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ అన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంతో బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర నాయకత్వం బీజేపీ చేస్తున్న ఆరాచకాలను వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలు, పార్టీ అనుబంధ నాయకులు, మహిళ నాయకురాళ్లు, బూత్, గ్రామ, వార్డు, డివిజన్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన దేప భాస్కర్ రెడ్డి

ఎర్రకుంట లోని పెట్రోల్ పంపు నుంచి పింకు ప్యాలెస్ వరకు వరద సమస్య



**మహేశ్వరం,మే 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీలోని ఎర్రకుంట & షాహిన్ నగర్ ప్రాంతంలో మహేశ్వరంనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పర్యటించారు. ఎర్రకుంటలోని పెట్రోల్ పంపు నుంచి పింక్ ప్యాలెస్ వరకు దెబ్బతిన్న రోడ్డును ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ విషయమై ఇప్పటికే మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం ఇంచార్జ్ కేఎల్లార్ సహకారంతో 47 లక్షల రూపాయల నిధులు మంజూరు అయిందని తెలిపారు. ఎర్రకుంట బిలాల్ మజీద్ నుంచి ప్రధాన రహదారి వరకు డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంతో పాటు ఉమర్ ఫారూఖీ మసీదు వరకు నూతనంగా రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రహదారి నిర్మాణంతో శ్రీశైలం వెళ్లే వాహనదారులకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్ రామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షైక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ బి.యాదగిరి, అబ్దుల్ భారీ,యూసఫ్ ఖాద్రి,తయ్యాబ్ దహని,మస్నా రవికుమార్, సయ్యద్ అబ్దుల్ రౌఫ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆలయ పాలక మండలి ఏర్పాటుకు ఎందుకు ముందడుగు పడటంలేదు?





- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తూ చట్ట సవరణ చేశాక కూడా ఎక్కడ తేడా కొడుతోంది..?
- నెలల తరబడి కసరత్తులు జరుగుతున్నా పాలకమండలి ఎంపిక కొలిక్కి రాకపోవడానికి కారణం ఏంటి..?
- ప్రభుత్వ పెద్దలకు ఎలాంటి సవాళ్ళు ఎదురవుతున్నాయి..?

**హైదరాబాద్,మే 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తిరుమల తిరుపతి దేవస్థానాల బోర్డ్ తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కూడా బోర్డ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం దేవాదాయ శాఖ చట్టాన్ని సవరించింది. కొత్త చట్టం ప్రకారం యాదగిరిగుట్ట ఆయలయానికి బోర్డు ఏర్పాటు చేసేందుకు రూట్ క్లియరైంది. ఒక చైర్మన్, 11 మంది పాలక మండలి సభ్యులు, మరో 6 మంది ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి మొత్తం 18 మందితో బోర్డ్ ఏర్పాటుకు నిర్ణయం జరిగింది. అయినా వ్యవహారం ఇంతవరకు కొలిక్కి రాలేదు. రెండు నెలలుగా తీవ్ర కసరత్తు జరుగుతున్నా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారట ప్రభుత్వ పెద్దలు. సేవా గుణం ఉన్న పారిశ్రామికవేత్తలు, ఆధ్యాత్మికవేత్తలు, వివిధ రంగాలలో నిష్ణాతులను సభ్యులుగా నియమించే అంశాన్ని పరిశీలిస్తోంది ప్రభుత్వం. అలాగే ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి కూడా బోర్డులో ప్రాతినిధ్యం కల్పించాలని నిర్ణయించింది. దీంతో జాతీయ స్థాయిలో యాదగిరిగుట్ట ఆలయ ప్రాచుర్యం పెరుగుతుందని ప్రభుత్వ ఆలోచన. అంతా బాగానే ఉన్నా కొత్త ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు మాత్రం జరగడంలేదు. చివరిసారిగా 2008లో ఏర్పాటైన నా ధర్మకర్తల మండలి 2010 వరకు కొనసాగింది. అప్పటినుండి 15 ఏళ్లుగా పాలక మండలి లేకుండానే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్వహణ కొనసాగుతోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ ట్రస్ట్ బోర్డ్ ఆలోచనతో చాలామంది కాంగ్రెస్ నాయకులు తమకు పదవులు వస్తాయని ఆశలు పెట్టుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పదేళ్ళపాటు పార్టీని నమ్ముకొని ఉన్న నేతలు, అసెంబ్లీ టిక్కెట్స్ ఆశించి నిరాశగా ఉన్నవారు, ఎమ్మెల్యేలను గెలిపించేందుకు కష్టపడిన నేతలు ఇలా రకరకాల కోటాల్లో ట్రస్ట్ బోర్డ్ పదవులు ఆశిస్తున్నారు కాంగ్రెస్ నాయకులు. వీరితో పాటు వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు యాదగిరిగుట్ట బోర్డు సభ్యులుగా, చైర్మన్ గా పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. వీరంతా ఎవరికి వారుగా తమ సన్నిహిత నేతల ద్వారా దేవస్థానం బోర్డులో చోటు కోసం లాబీయింగ్ చేస్తున్నారట. ఎట్టిపరిస్థితుల్లో తమకు పాలక మండలి సభ్యుడి పదవి ఇప్పించాలంటూ ప్రభుత్వంలోని ముఖ్యుల మీద వత్తిళ్ళ తెస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. అటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సైతం పాలకమండలిలో సభ్యులు, ఛైర్మన్గా మా వాళ్ళే ఎక్కువగా ఉండాలని పట్టుదలకు పోతుండటంతో పీటముడి బిగుసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇలా ఎవరికి వారే బోర్డ్ ఛైర్మన్, సభ్యుల పదవుల కోసం గట్టి ప్రయత్నాల్లో ఉన్నారట. బలమైన, పరపతి ఉన్న నాయకులే పోటీ పడటం కారణంగా తుది నిర్ణయంలో జాప్యం జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఛైర్మన్ పదవి తన వర్గానికంటే తన వర్గానికే కావాలంటూ ఇద్దరు మంత్రులు పట్టుదలకు పోవడంవల్ల ఎంపిక ప్రభుత్వానికి తలనొప్పిగా మారినట్టు ప్రచారం జరుగుతోంది. అసలు ఛైర్మన్ దగ్గరే ముడి బిగుసుకుపోవడంతో ఇక బోర్డ్ సభ్యుల విషయం మీద దృష్టి పెట్టే అవకాశం లేకుండా పోతోందని అంటున్నారు. ఇద్దరు కీలక నేతలను కాదనలేక బోర్డు ఏర్పాటుకు ముందడుగు వేయలేక ముఖ్యమంత్రి కూడా తీవ్ర సందిగ్ధంలో ఉన్నట్టు సమాచారం. ఇది చాలదన్నట్టు రాష్ట్ర స్థాయిలో కీలక నామినేటేడ్ పదవులు ఆశిస్తున్న కొందరు నేతలు కూడా యాదగిరిగుట్ట ఆలయ బోర్డు ఛైర్మన్ గా తమనే ఎంపిక చేయాలని వత్తిడి చేస్తున్నారట. ఇలాంటి రాజకీయ పరిస్థితుల నడుమ ఛైర్మన్ ఎంపిక ప్రభుత్వానికి సవాల్ మారిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మొత్తంగా ఆశావాహులంతా విన్నపాలు వినవలె అంటూ తమ ప్రియతమ నేతలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలు ఎలా ఉన్న చివరికి ఆ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నారసింహుడి కరుణా కటాక్షాలు ఎవరి మీదున్నాయో చూడాలి.

# ఇందిరమ్మ ఇల్లు పేదవాడి.... కళ్ళల్లో ఆనందం


**కొండారెడ్డిపల్లి గ్రామంలో.. ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో.. ముగ్గు పోయించిన నాయకులు**





**కేశంపేట్,మే 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో... లబ్ధిదారులకు ముగ్గు పోయించి భూమి పూజ చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు త్రిప్పిశెట్టి సుదర్శన్, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు,వట్టెల లింగం, ఏర్పుల లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తార్నాక శ్రీను, సూరం శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప్ కుమార్ ,కారోబార్ రాజు, యాదయ్య,రాము, శ్రీను, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# యాచారం మండల కేంద్రంలో ఘోర రోడ్డుప్రమాదం ఇద్దరు యువకులు మృతి



**ఇబ్రహీంపట్నం,మే 24(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల కేంద్రంలోని తిరుమలేశుని గుట్ట సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాద్ - నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మల్లేపల్లి మండలం దంజిలాల్ తండాకు చెందిన రామావత్ అరుణ్ నాయక్, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం పల్లె చెల్కతండాకు చెందిన విస్లావత్ అశోక్ నాయక్‌లు బుల్లెట్ వాహనంపై హైదరాబాద్ నుంచి యాచారం వైపు వస్తున్నారు. యాచారం మండల కేంద్రంలోని తిరుమలేశ్ని గుట్ట సమీపంలోకి రాగానే గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో బుల్లెట్ వాహనం నుజ్జునుజ్జయింది. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# సర్వదేవతల సమ్మేళనం.. బొడ్రాయి సంబురం:కందుల తానీషా గౌడ్



**మే 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) వలిగొండ ( ప్రతినిధి)**
వలిగొండ మండలం సంగెం గ్రామంలో శనివారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో బిజెపి జిల్లా నాయకులు కందుల తానిషా గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుష్టశక్తులు, ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని తెలిపారు.

# ఉప్పల చారిస్టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణి మహిళలకు మెడికల్ కిట్లు పంపిణీ



**కల్వకుర్తి,మే 24( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కల్వకుర్తి పట్టణ పరిధిలో ముకురాల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు, కల్వకుర్తి మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బావండ్లమధు, తెలంగాణ జాగృతి, జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, పూరి రమేష్, ముకురాల గ్రామం మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, రేరయ్య, జంగయ్య, షఫీ, శరత్, మల్లేష్, పరుశరాములు, మల్లేష్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ఫలితాలలో కల్వకుర్తి కేపీ విద్యార్థుల ప్రతిభ


శశాంక్ 122 వ ర్యాంక్


లక్ష్మీనాథ్ 176 వ ర్యాంక్


చరణ్ చారి 202 వ ర్యాంక్

**కల్వకుర్తి, మే 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో గత 14 సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పరీక్షల ఫలితాలలో అగ్రగామిగా నిలుస్తున్న కల్వకుర్తి కేఐపి ఇన్స్టిట్యూట్ పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ర్యాంకులు సాధించారని డైరెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.. ఫలితాల విడుదల అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేసినందుకే మంచి ఫలితాలు వచ్చాయన్నారు. నేడు విడుదలైన పాలిటెక్నిక్ ర్యాంకుల్లో శశాంక్ 122 ,లక్ష్మీనాథ్ 176,చరణ్ చారి 202,చైతన్య ప్రసాద్ 1183,శ్రీయాబినీత్ 1410 ర్యాంకులు సాధించారని తెలిపారు. కెఐపి ఇన్స్టిట్యూట్ లో కోచింగ్ తీసుకున్న ఎందరో విద్యార్థులు మంచి మార్కులు,ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని నవీన్ కుమార్ అన్నారు. పాలిటెక్నిక్ లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు**



**వనపర్తి,మే 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం పెబ్బర్ మార్కెట్ యార్డు, చెలిమిళ్ళ, వెంకటాపూర్, అయవారిపల్లి వరి కొనుగోలు కంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, తేమ శాతం సరిగ్గా వచ్చిన వడ్లను తూకం చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. లారీలు వచ్చిన వెంటనే ధాన్యాని మిల్లులు, గోదాములకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతుండటంతో వడ్లు తడచిపోకుండా టార్పాలిన్ కప్పాలని నిర్వాహకులను ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రతి కొనుగోలు కేంద్రానికి లారీలు ప్రతిరోజూ వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్వహణ పై నిర్లక్ష్యంగా ఉన్న శ్రీరంగాపూర్ కొనుగోలు కేంద్రం సి.ఇ.ఒ కు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించారు.

# గోకారంలో వైభవంగా బొడ్రాయి పండుగ



**మే 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వలిగొండ ( ప్రతినిధి)** మండల పరిధిలోని గోకారం గ్రామ పంచాయతీలోని బొడ్రాయి ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు గ్రామ ప్రజలంతా బోనాలతో బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు వేద పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య బొడ్రాయి నాభిశిలా తృతీయ వార్షికోత్సవ పూజలు గ్రామస్తులు నిర్వహించారు గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామంలోని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎంసి డైరెక్టర్ గుండు దానయ్య గౌడ్ మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంకించారు తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు నాయకులు పాండు పాలకూర్ల వెంకటేశం గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యపు నీడలో సీసీ రోడ్ల నిర్మాణాలు..





**- అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు దుర్వినియోగం**


**- అవస్థలు పడుతున్న ప్రజలు, వాహనచోదకులు**

**హైదరాబాద్,మే 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** ప్రభుత్వం సీసీ రోడ్లను ఇటీవల మంజూరు చేసింది. కాగా సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో, కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యంతో సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోంది. ఇందులో



భాగంగా బడంగ్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బీ ఎన్ రెడ్డి నగర్ - వినాయక హిల్స్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు అయ్యాయి. నిధులు మంజూరు అయిన అనంతరం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు ఇప్పటికీ రెండు నెలల గడుస్తున్న పూర్తికాని సీసీ రోడ్డు పనులు దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. దీని పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# రైతన్నా... కల్తీల బారిన పడకన్నా





**-విత్తన కల్తీలపై రైతులు కనీస అవగాహన కలిగి ఉండాలి**

**-సీజన్ సమీపిస్తుండటంతో నచ్చిన విత్తన బ్రాండ్ ల కొరకు కర్షకుల ఆరాటం**

**-కృత్రిమ విత్తన కొరతకు పరోక్షంగా కారణమవుతున్న రైతాంగం**


రైతులు ఆరుగాలం కష్టపడి, చెమట చిందించి పండించిన పంటలు సత్ఫలితాలను ఇచ్చినప్పుడే వ్యవసాయం లభసాటిగా సాగుతుంది మరియు రైతుకు వ్యవసాయం గిట్టుబాటు అవుతుంది. దురదృష్టవశాత్తు రైతు చేసే కష్టానికి కొన్నిసార్లు ప్రకృతి సహకరించకపోవడం, మరి కొన్నిసార్లు అనుకున్న దిగుబడి రాక, పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతు నానావిధాలుగా నష్టపోతూ వస్తున్నాడు. దీనికి తోడు కొంతమంది స్వార్థ వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా చేపట్టే కల్తీల వల్ల సాగు పెట్టుబడిలో సింహభాగం ఉండే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు నాణ్యత లేక, పంట కొరకు పెట్టిన పెట్టుబడి సైతం రాబట్టుకోలేక రైతు తీవ్రమైన ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారు. యాసంగి సీజన్ ముగిసిపోయి వర్షాకాలం సీజన్ సమీపిస్తుండటంతో ప్రస్తుతం రైతాంగం అధిక దిగుబడినిచ్చే, నాణ్యమైన విత్తనాల వేట లో తలమునకలై ఉన్నారు. ఈ సందర్భంగా విత్తనాల కొనుగోలు సందర్భంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ బాదావత్ రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు.

**విత్తన కొనుగోలు రశీదు లో కీలక సమాచారం**

కల్తీ విత్తనాల బారిన పడి నష్టపోయిన రైతులకు సత్వర న్యాయం అందించడంలోనూ, కనీస ఆర్థిక ఉపశమనం కల్పించడంలోనూ విత్తన కొనుగోలు రశీదు అత్యంత కీలకం. కావున విత్తన కొనుగోలు రసీదులో ఈ క్రింది అంశాలు నమోదు చేయించుకునే లాగా రైతులు జాగ్రత్త వహించాలి.

-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ నుండి లైసెన్సు పొందిన విత్తన కంపెనీలు మరియు, డీలర్ల నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలి.

-గ్రామాలలో తిరుగుతూ లూజుగా విత్తనాలు అమ్మేవారు వివిధ మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ఇటువంటి వారికి సంబంధించిన



సమాచారాన్ని రైతులు బాధ్యతాయుతంగా వ్యవసాయ శాఖ అధికారులకు గాని పోలీసులకు గాని తెలియపరచాలి.

-విత్తనాల కొనుగోలు రశీదులో తప్పనిసరిగా రైతు పేరు, తండ్రి పేరు, గ్రామము తో పాటుగా కొనుగోలు చేసిన విత్తన కంపెనీ పేరు, రకము, పరిమాణము, లాట్ నెంబరు, బ్యాచ్ నంబరు తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి.

-విత్తన రశీదు పై తప్పనిసరిగా రైతు సంతకం ఉండాలి.

-పంట కాలం పూర్తయ్యే వరకు తప్పనిసరిగా విత్తనాల కొనుగోలు సంబంధిత రసీదులను, విత్తన ప్యాకెట్ ల కవర్లు, లేదా డబ్బాలను కూడా జాగ్రత్తగా భద్రపరిచి ఉంచాలి.

-చిరిగిన, లేదా మూతి తెరిచి ఉన్న విత్తన ప్యాకెట్లను కొనుగోలు చేయకూడదు.

**రైతు స్థాయిలో విత్తన పరీక్ష అనివార్యం:**

-రైతులు కొనుగోలు చేసిన విత్తనాలను నేరుగా పంటచేలలో విత్తుకోకుండా కొన్ని సులువైన విధానాలలో రైతు స్థాయిలోనే విత్తన పరీక్షలు చేసుకోవచ్చు.

-విత్తన పరిమాణాన్ని బట్టి 20 నుండి 100 గింజలను ఒక పాత్రలో ఇసుక తీసుకుని గానీ, పేపర్ టవల్ విధానంలో గాని విత్తన మొలక పరీక్షలు సులువుగా చేపట్టవచ్చు.

-ఈ విధానంలో విత్తన పరీక్షలు చేపట్టినప్పుడు మినిమం మొలకశాతం వరి విత్తనాలకు 80%, మొక్కజొన్నకు 80% , పత్తి విత్తనాలకు 65 %, జొన్నలు 80%, నువ్వులు 80%, సోయా బీన్ 70% మొలకలు వస్తే అవి నాణ్యమైన విత్తనాలుగా ధ్రువీకరించుకోవచ్చు.

-విత్తన పరీక్ష చేసుకోలేని పక్షంలో కనీసం 20 నుండి 100 విత్తనాలను ఐనా భద్రపరుచుకోవడం ఉత్తమం.

**కృత్రిమ విత్తన కొరత కు కారణం కాకూడదు...**

రాష్ట్రంలో రైతులు సాగు చేసే ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న మొదలగు పంటలకు సంబంధించి రాష్ట్ర రైతాంగం మొత్తానికి సరిపడా విత్తనాలను సరఫరా చేసే విధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ సీజన్ ప్రారంభం కంటే ముందే సమాయత్తం చేస్తుంది.

గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఈ సంవత్సరం వర్షాకాలం సీజన్ కు ఏ మేరకు విత్తన అవసరం ఏర్పడుతుందో వ్యవసాయ శాఖ ముందుగానే అంచనా వేసి దానికి సరిపడా విత్తనాలను వివిధ ప్రభుత్వ ప్రైవేటు విత్తన సంస్థల ద్వారా ఉత్పత్తి చేసే లాగా ఏర్పాట్లు చేస్తుంది.

ప్రభుత్వ అనుమతి పొందిన అన్ని విత్తన కంపెనీలు, మరియు అవి ఉత్పత్తి చేసే అన్ని రకాల విత్తనాలు కూడా అధిక దిగుబడిని ఇచ్చే విధంగానే ఉంటాయి.

-విత్తన నాణ్యతకు రైతు శ్రమ తోడైనప్పుడు మాత్రమే అధిక దిగుబడులు సాధ్యమవుతాయి అనే విషయాన్ని రైతులు గుర్తించాలి.

-కావున రైతు సోదరులు ఒకే కంపెనీకి చెందిన ఒకే రకం విత్తనం కావాలని డిమాండ్ చేయడం వల్ల వ్యాపారులు ఆ విత్తన రకాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడానికి పరోక్షంగా రైతుల కారణమవుతున్నారనే విషయాన్ని గ్రహించాలి.

**వ్యాసకర్త**

**రాజ్ కుమార్ బాదావత్**

**రాష్ట్ర అధ్యక్షుడు**

**తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం**



# బిజినెస్

## సింగిల్ చార్జ్‌పై 835 కిలోమీటర్ల మైలేజ్.. అదరగొడుతున్న చైనా కారు



షియోమీ వైయూ7 పేరుతో విడుదలైన ఈ కారు డిజైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. గాలిపై స్వారీ అనే అర్థం వచ్చేలా ఈ పేరు పెట్టారు. దీని ప్రత్యేకతల్లోకి వెళితే ముందుగా రేంజ్ గురించి చెప్పుకోవాలి. పూర్తిస్థాయి సింగిల్ చార్జిపై సుమారు 835 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. కారు పొడవు 4,999 ఎంఎం, వెడల్పు 1,996 ఎంఎం, ఎత్తు 1600 ఎంఎం, వీల్ బేస్ 3000 ఎంఎం కొలతలతో తయారు చేశారు. మూడు రకాల ఆకర్షణీయమైన రంగుల్లో షియోమి కారు ఆకట్టుకుంటోంది. ఎమరాల్డ్ గ్రీన్, టైటానియం సిల్వర్, లావా ఆరెంజ్ కలర్లలో సూపర్ లుక్ తో తీసుకువచ్చారు. కేవలం 3.23 సెకన్లలోనే సున్నా నుంచి వంద కిలోమీటర్ల వేగం అందుకోవడం ఈ కారు ప్రత్యేకత. గరిష్టంగా గంటకు 253 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. ప్రత్యేకతల విషయానికి వస్తే గరిష్ట రివల్యూషన్ ను 22,000 ఆర్ పీఎంకు పెంచారు. 528 ఎన్ ఎం గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. దీనిలోని డ్యూయల్ మోటారు ఫోర్ వీల్ డ్రైవ్ వెర్షన్ ద్వారా గరిష్టంగా 680 బీహెచ్ పీ హార్స్ పవర్, 508 కేడబ్ల్యూ గరిష్ట శక్తి పొందుతుంది. దీంతో కారు పనితీరు బ్రహ్మాండంగా ఉంటుంది. షియోమి వైయూ7 కారును మూడు రకాల వేరియంట్లలో అందుబాటులోకి తీసుకువచ్చారు. వాటికి స్టాండర్డ్, ప్రో, మాక్స్ అని పేర్లు పెట్టారు. వీటిలో స్టాండర్డ్ వేరియంట్ ను బేస్ మోడల్ అని చెప్పవచ్చు. దీనిలో 96.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జిపై సుమారు 835 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. రెండో వేరియంట్ అయిన ప్రో మోడల్ కారులో 96.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ అమర్చారు. దీని రేంజ్ సుమారు 760 కిలోమీటర్లు. చివర వేరియంట్ అయిన మాక్స్ లో 101.7 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉంది. ఇది సుమారు 770 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.అత్యంత వేగవంతంగా చార్జింగ్ కావడం ఈ కారు బ్యాటరీల మరో ప్రత్యేకత. 897 వీ పీక్ వోల్టేజ్ తో 800 వీ సిలికాన్ కార్బైడ్ హై వోల్టేజ్ ప్లాట్ ఫాం కారణంగా తొందరగా చార్జింగ్ అవుతాయి. కేవలం 12 నిమిషాల్లో పది శాతం నుంచి 80 శాతం చార్జింగ్ అవుతుంది. కేవలం 15 నిమిషాల పాటు చార్జింగ్ చేస్తే సుమారు 620 కిలోమీటర్ల ప్రయాణించవచ్చు. కాగా.. చైనా కంపెనీ షియోమీ నుంచి ఇప్పటికే ఎస్ యూ7 పేరుతో ఎస్ యూవీ విడుదలైంది. దాన్ని విడుదల చేసిన 27 నిమిషాల్లోనే 50 వేల ఆర్డర్లు వచ్చినట్టు కంపెనీ తెలిపింది. ఈ కార్ల ద్వారా భారతదేశంలోని ఎలక్ట్రిక్ మార్కెట్ లో తన వాటా పెంచుకోవాలని షియోమీ భావిస్తోంది.

## రోడ్లపై దూసుకుపోనున్న ఓలా బైక్స్.. ఆ బైక్ డెలివరీలు షురూ



ఓలా రోడ్ స్టర్ ఎక్స్ బైక్ లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 2.5, 3.5, 4.5 కేడబ్ల్యూహెచ్ అనే మూడు రకాల బ్యాటరీ ప్యాక్ లతో తీసుకువచ్చారు. ప్రతి వేరియంట్ లో 4.3 అంగుళాల ఎల్ సీడీ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెల్ ఏర్పాటు చేశారు. బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్ బై టర్న్ నావిగేషన్, రివర్స్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్ తదితర ప్రయోజనాలు అందిస్తుంది. బ్రేక్ బై వైర్ టెక్నాలజీ, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ అదనపు ప్రత్యేకతలు. రోడ్ స్టర్ ఎక్స్ లో టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కు, వెనుక భాగంలో డ్యూయల్ షాక్ అబ్జార్వర్లు ఏర్పాటు చేశారు. ముందు 18 అంగుళాలు, వెనుక 17 అంగుళాల అల్లాయ్ వీల్స్ అమర్చారు. ఇవి రెండూ ట్యూబ్ లెస్ టైర్లు కావడం విశేషం. ఈ బైక్ గ్రౌండ్ క్లియరెన్స్ 180 ఎంఎంగా ఉంది. అలాగే అన్ని వేరియంట్లలో 7కే మిడ్ మౌంటెడ్ మోటారును వినియోగించారు.

**బేస్ వేరియంట్**

రోడ్ స్టర్ ఎక్స్ బైకు సిరీస్ లోని బేస్ వేరియంట్ లో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. దీని ధర కేవలం రూ.74,999 (ఎక్స్ షోరూమ్) మాత్రమే. పూర్తిస్థాయి సింగిల్ చార్జిపై సుమారు 140 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. గంటకు గరిష్టంగా 105 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం 3.4 సెకన్లలోనే సున్నా నుంచి 40 కిలోమీటర్ల వేగం అందుకుంటుంది.

**మిడ్ స్పెక్ వేరియంట్**

మిడ్ స్పెక్ వేరియంట్ లో 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ అమర్చారు. సింగిల్ చార్జిపై సుమారు 196 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. బేస్ మోడల్ తో పోల్చితే చాలా మెరుగైన పరిధిని అందిస్తుంది. కేవలం 3.1 సెకన్లలో సుమారు 40 కిలోమీటర్ల వేగం అందుకుంటుంది. గంటకు గరిష్టంగా 108 కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంది. ఈ మిడ్ స్పెక్ వేరియంట్ రూ.84,999కి అందుబాటులోకి వచ్చింది.

## మళ్లీ భారీగా పెరిగిన బంగారం ధరలు..

**తెలుగు రాష్ట్రాల్లో లేటెస్ట్ రేట్లు ఇవే**



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే తగ్గిన బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి.. మళ్లీ పెరుగుతున్నాయి.. 95వేల వరకు దిగొచ్చిన బంగారం ధరలు.. మళ్లీ నాలుగైదు రోజుల్లోనే 98వేల మార్క్ దాటాయి. బుధవారం రూ.2400 మేర పెరిగిన ధరలు.. తాజాగా.. శనివారం కూడా పెరిగాయి.. స్వచ్ఛమైన బంగారం పదిగ్రాములపై రూ.550 మేర ధర పెరిగింది.. పలు బులియన్ మార్కెట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.550 మేర ధర పెరిగి రూ.98,080 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.500 మేర పెరిగి రూ.89,900 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర ధర తగ్గి.. రూ.99,900 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,080గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,900లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,10,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,080గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,900లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,900లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,230గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 90,050లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.99,900లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.98,080, 22 క్యారెట్ల ధర రూ.89,900 గా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.98,080, 22 క్యారెట్ల ధర రూ.89,900 గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.98,080, 22 క్యారెట్ల ధర రూ.89,900 గా ఉంది.

# స్పోర్ట్స్

## టీమ్ ఇండియా టెస్ట్ సిరీస్‌కు కెప్టెన్‌గా గిల్..

**ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ**



ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో భారత టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్ ఎవరన్నదానిపై క్లారిటీ వచ్చేసింది. అందరూ ఊహించినట్టే.. టీమిండియా 37వ టెస్ట్ కెప్టెన్ గా శుభమన్ గిల్ ( ) నియమితులయ్యారు. ముంబైలో జరిగిన సీనియర్ సెలక్షన్ కమిటీ సమావేశంలో బీసీసీఐ ఈ మేరకు ప్రకటించింది. ఇక వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌కు ఛాన్స్ ఇచ్చారు.ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు వెళ్లనున్న భారత జట్టు సభ్యుల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. జట్టులో గిల్(కెప్టెన్), పంత్(వైస్ కెప్టెన్), యశశ్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, జడేజా, ధ్రువ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్‌దీప్, అర్ష్‌దీప్, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ ప్యానెల్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇవాళ సమావేశమైన ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జూన్ 20న హెడింగ్లీలో ప్రారంభమయ్యే ఇంగ్లండ్‌తో జరిగే 5 టెస్టుల సిరీస్‌కు 18 మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు.

## మలేషియా మాస్టర్స్ ఫైనల్లోకి శ్రీకాంత్



ఇండియన్ స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ .. మలేషియా మాస్టర్స్ సూపర్ 500 టోర్నీ ఫైనల్లోకి ప్రవేశించాడు. బీడబ్ల్యూఎఫ్ ఈవెంట్‌లో ఆరేళ్ల తర్వాత శ్రీకాంత్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. జరిగిన సెమీస్ మ్యాచ్‌లో అతను వరుస గేమ్‌ల్లో విజయం సాధించాడు. జపాన్‌కు చెందిన యుషి తనకపై 21-18 , 24-22 స్కోర్‌తో నెగ్గాడు. 2019 తర్వాత శ్రీకాంత్.. తొలిసారి బీడబ్ల్యూఎఫ్ ఫైనల్లోకి ఎంట్రీఇచ్చాడు. గతంలో వరల్డ్ నెంబర్ వన్ స్థానంలో ఉన్న 32 ఏళ్ల ఆ ప్లేయర్ మళ్లీ చాన్నాళ్ల తర్వాత టాప్ ఆటను కనబరిచాడు. ప్రస్తుతం అతను 65వ ర్యాంక్‌లో ఉన్నాడు. ఓ దశలో ఈ టోర్నీ కోసం అతను క్వాలిఫైయర్స్ ఆడాల్సి వచ్చింది.వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడలిస్ట్ అయిన శ్రీకాంత్.. వరల్డ్ నెంబర్ 23 తనకపై వరుస గేమ్‌ల్లో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశాడు. 2017లో అతను బీడబ్ల్యూఎఫ్ నాలుగు టైటిళ్లు గెలిచాడు. గత కొన్ని సీజన్ల నుంచి శ్రీకాంత్ తడబడ్డాడు. ఫామ్, ఫిట్‌నెస్ కోసం తీవ్రంగా శ్రమించాడు.

## రజత్ పాటిదార్‌కు షాక్..

**రూ.24లక్షల జరిమానా విధించిన ఐపీఎల్ పరిపాలన..!**



సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమిపాలైన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ రజత్ పాటిదార్‌కు రూ.24లక్షల జరిమానా విధించారు. సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్‌కు సైతం స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి.. తొలిసారిగా స్లో ఓవర్‌రేట్ రావడంతో కేవలం రూ.12లక్షల జరిమానా విధించారు. నిర్ణీత ఓవర్ల కోటాను సమయంలోగా వేయకపోవడంతో ఇది రెండోసారి. దాంతో రజత్ పాటిదార్‌కు ఐపీఎల్ పరిపాలన రూ.24లక్షల జరిమానా విధించింది.ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా మిగిలిన ప్లేయింగ్ పదకొండు మంది సభ్యులకు వ్యక్తిగతంగా రూ.6 లక్షలు.. లేదంటే మ్యాచ్ ఫీజులో 25 శాతం, ఏది తక్కువైతే అది జరిమానాగా విధించనున్నట్లు తెలిపింది. షాకింగ్ విజయం ఏంటంటే.. ఆర్‌సీబీ జట్టు ముందుగా బౌలింగ్ చేసింది. ఈ మ్యాచ్‌లో రజత్ కాకుండా.. జితేశ్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రజత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చాడు. అయినా ఈ మ్యాచ్‌లో రూ.24లక్షల జరిమానా విధించారు. రెగ్యులర్ కెప్టెన్ పాటిదార్ కావడంతో జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్‌కు రూ.12లక్షల జరిమానా విధించారు. సన్‌రైజర్స్ ఇప్పటికే ఐపీఎల్ ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. ఆర్‌సీబీ ప్లేఆఫ్‌లోకి దూసుకెళ్లింది. సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 42 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఐపీఎల్ చివరి మ్యాచ్‌ను సన్‌రైజర్స్ ఈ నెల 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనున్నది. ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసిన ఎస్ఆర్‌హెచ్.. ఆ తర్వాత 19.5 ఓవర్లలోనే 189 పరుగులకు ఆర్‌సీబీని ఆల్ అవుట్ చేసింది. సన్‌రైజర్స్‌పై ఓటమితో ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో తొలి రెండుస్థానాలకు చేరుకోవడం కష్టంగా మారింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 48 బంతుల్లో 94 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచులో ఇషాన్ ఏడు ఫోర్లు, ఐదు సిక్సర్లు బాదాడు.